విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 03 జూన్ 2025 8 పేజీలు

రాజమండ్రిలో

తాడేపల్లిగూడెంలో

సామర్లకోటలో

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

ఉభయ గోదావరి జిల్లాల్లో సీపీఐ ధర్నా, నిరసన

విశాలాంధ్ర-రాజమండ్రి / తాడేపల్లిగూడెం/సామర్లకోట : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓ నంబరు 23 తక్షణమే అమలు చేసి పేదల సొంతింటి కల నెరవేర్చాలని అప్పుడే సుపరిపాలన సంబరాలు జరుపుకోవాలని సీపీఐ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి 1200 ఇళ్ళ స్థలాల వ్యక్తిగత అర్జీలు అందజేశారు. అంతకుముందు ప్రదర్శన నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తాం అన్న హామీ ఎప్పటికి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేసారు. ఇళ్ళు లేని పేదలు చాలీ చాలని ఆదాయాలతో నెలకు ఐదు నుంచి ఆరు వేల రూపాయలు ఇళ్ళ అద్దెలు చెల్లించలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే జీఓ అమలుకు ఆదేశాలిచ్చి అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని మధు డిమాండ్ చేసారు. ధర్నాలో సీపీఐ నగర కార్యదర్శి వి. కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమణ, నగర కార్యవర్గ సభ్యులు పి. లావణ్య, టి. నాగేశ్వరరావు, పి. త్రిమూర్తులు, కె.శ్రీనివాస్, మున్సిపల్ నాయకులు రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరరావు, దుర్గమ్మ జట్ల సంఘం నాయకులు అప్పల నాయుడు, దేముడి బాబు వెంకట్రావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

> రాష్ట్ర ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయాలని, పేదలకు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం కలెక్టరేట్‌లు, మండల తహసీల్దారు కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాల్లో చేపట్టిన ఈ కార్యక్రమానికి పేదల నుంచి విశేష స్పందన లభించింది.

తాడేపల్లిగూడెం: అందరికీ ఇళ్ళు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓ నంబరు 23 తక్షణమే అమలు చేసి పేదల సొంతింటి కల నెరవేర్చాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేసారు. సీపీఐ తాడేపల్లిగూడెం పట్టణ సమితి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని, ఇళ్ళ స్థలాల వ్యక్తిగత అర్జీలను తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తాం అన్న హామీ ఎప్పటికి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేసారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాన్నారు. సీపీఐ తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది అవుతుందని ఇప్పటికైనా కాలయాపన లేకుండా తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. అమ్మఒడి, ఉచిత బస్ తదితర ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ ▶మిగతా 2లో..

ఈడా చైర్మన్‌గా శివప్రసాద్

- అట్టహాసంగా ప్రమాణ స్వీకారం
- ఏలూరు నగరాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగండి : మంత్రి కొలుసు సూచన

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఎట్టకేలకు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఈడా) పదవిని ప్రభుత్వం భర్తీ చేసింది. గత ఏడాది అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ రెండు దఫాలుగా రాష్ట్రంలోని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినప్పటికీ ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పదవిని భర్తీ చేయలేదు. దీంతో ఈ పదవిపై ఎంతోమంది ఆశలు పెంచుకున్నారు. పైరవీలు సైతం చేశారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య సూచించిన వ్యక్తికే ఈడా ▶మిగతా 2లో..



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: పశ్చిమగోదావరి జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీతో సమావేశమై బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జూన్ 12వ తేదీని ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జూన్ 1 నుండి 30 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బాల కార్మికులను రక్షించడం, పాఠశాల విద్య, సమర్థ వంతమైన పునరావాసం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, పోలీసు, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖలు, వైద్య ఆరోగ్య శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా న్యాయసేవా అథారిటీ, బాలల రక్షణ అధికారి, చైల్డ్‌లైన్, స్వచ్ఛంద సంస్థలు, బిబిఏ వంటి సంబంధిత లైన్ విభాగాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కమిటీ సభ్యులందరి సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో పాటు కార్మిక శాఖ అధికారులు రైల్వే స్టేషన్లు, హొటళ్ళు, ధాబాలు, బార్లు, రెస్టారెంట్లు, ఇటుక బట్టీలు, దుకాణాలు, సంస్థలు, భవనాలు ▶మిగతా 2లో..

పిజిఆర్ఎస్‌లో అందిన ఫిర్యాదులకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలి

జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డియల్డీవో ఏ.బి.పి.వి.లక్ష్మి, జిల్లా కలెక్టరేటు ఏవో యన్.వి. నాంచారయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలను సత్వర పరిష్కారానికి అధికారులు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను అదే ఫిర్యాదు మరల పిజిఆర్ఎస్‌కు రాకుండా శాశ్వత పరిష్కారాన్ని చూపాలని సూచించారు. సోమవారం పిజిఆర్ఎస్ ద్వారా 204 అర్జీలు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, జిల్లా కలెక్టరేటు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చిన్న వెంకన్న దేవస్థానం ఏఈవోగా రమణరాజు నియామకం

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల దేవస్థానం ఏఈఓగా రమణ రాజుకు పదోన్నతి కల్పిస్తూ సోమవారం దేవస్థానం ఈవో ఎన్వీఎస్ఎన్ మూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండు రోజుల క్రితం ఏఈఓగా పనిచేస్తున్న లక్ష్మణస్వామి పదవీవిరమణ పొందడంతో ఆలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న రమణరాజుకు ఏఈవోగా పదోన్నతి లభించింది. ఈ మేరకు పదోన్నతి ఉత్తర్వులను రమణరాజుకు ఆలయ ఈవో అందజేశారు. చిన్న వెంకన్నను దర్శించడానికి వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పనలో ప్రత్యేక దృష్టి సారించాలని ఏఈఓకు సూచించారు.

జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలు

విశాలాంధ్ర – ఆగిరిపల్లి: చదువులో అంకితభావం, ఓర్పు పట్టుదలతో ప్రయత్నించాలే గాని అద్భుతమైన విజయాలు సాధించవచ్చునని ఆగిరిపల్లి మండల విద్యార్థులు నిరూపించారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి విద్యార్థులు పడిన శ్రమ, చేసిన కృషి ఫలితం ఈ నెల 2 న విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలే. ఆగిరిపల్లి మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఆల్ ఇండియా 255, 471వ ర్యాంకులు సాధించారు. ఆగిరిపల్లి గ్రామంలోని మానేపల్లి కృష్ణనాథ్, సునీత దంపతుల కుమారుడు సాయి సుమేధ్ బెంగళూరులోని నారాయణ కాలేజీలో విద్యను అభ్యసించి 255వ ర్యాంకు సాధించాడు. ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్ల గ్రామానికి చెందిన కోట రవి, నాగపూర్ణిమ దంపతుల కుమారుడు కోట మంజునాథ్ 10వ తరగతి జవహర్ నవోదయ స్కూల్లో చదివి 447/500 మార్కులు సాధించాడు.

అర్జీలకు పరిష్కారం చూపాలి

జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

విశాలాంధ్ర -భీమవరం టౌన్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు వెంటనే పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, పోలీస్ అధికారులకు సూచించారు. భీమవరం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 17 అర్జీలు వచ్చాయని వాటిని పరిశీలన చేసి పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వి. భీమారావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి. పుల్లారావు, డిసిఆర్బి ఇన్‌స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నిర్మూలించాలి

(1వ పేజీ తరువాయి)

ఇతర నిర్మాణ పనుల ప్రదేశాలు, ఆటో మొబైల్ వర్క్‌షాప్‌లు, గృహ పని ప్రదేశాల్లో 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను నియమించడాన్ని, 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల కౌమారదశ కార్మికులను గుర్తించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకస లక్ష్మి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ, డీఈవో ఇ.నారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి వి ఎస్ బి ఆర్ రాజు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, ఎస్ ఎస్ ఏ ఏపీసి పి.శ్యాంసుందర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శివప్రసాద్

(1వ పేజీ తరువాయి)

చైర్మన్ పదవి దక్కింది. దీంతో సోమవారం ఏలూరు నగరంలో ఎంతో అట్టహాసంగా ఈడ చైర్మన్ బాధ్యతలను ప్రజా ప్రతినిధులు, ప్రముఖుల మధ్య పెద్దిబోయిన శివప్రసాద్ లాంఛనంగా స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరై శివప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఏలూరు నగర అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని శివప్రసాద్ కు సూచించారు. అంకిత భావంతో ప్రజలకు సేవలు చేసే వారికి పదవులు లభిస్తాయడానికి 'ఈడా' చైర్మన్ శివప్రసాద్ నిదర్శనమన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ పెద్దిబోయిన శివప్రసాద్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్త అన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల సేవ కోసం పనిచేయాలన్నారు. ఈడా చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన పెద్దిబోయిన శివప్రసాద్ మాట్లాడుతూ తనకు ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా అవకాశం ఇచ్చిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నగరాభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబు, మాజీ మంత్రి మారడాని రంగారావు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ, కూటమి నాయకులు పుప్పాల జగదీష్‌బాబు, చోడే వెంకటరత్నం, దాసరి ఆంజనేయులు, మధ్యాహ్నపు బలరాం ప్రభృతులు పాల్గొన్నారు.

కేటాయించాలి

(1వ పేజీ తరువాయి)

చేసారు. ఏపీ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు వడ్డాది మేరీ, కార్యదర్శి ఎన్. నాగలక్ష్మి, మహిళా నాయకులు యడవల్లి అన్నపూర్ణ, వై.అక్కమ్మ గ్రంధి మాధవి, వరలక్ష్మి తదితరులు ధర్నాకు నాయకత్వం వహించారు.

సామర్లకోట : పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సామర్లకోట ఎమ్మార్వో కార్యాలయం వద్ద సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ది రెడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. బోడకొండ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయినా పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. అర్హులైన పేద ప్రజలందరికీ గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు భూమిని, అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమి మంజూరు చేసి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు లోన్లు మంజూరు చేయాలని అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అనారోగ్యాలు, డెలివరీలు ఆపరేషన్లు చేయించుకుని మంచానికే పరిమితమైన వారికి ఆసరా ద్వారా వచ్చే ఆర్థిక సహాయం అందడం లేదన్నారు. కుటుంబంలో యజమాని చనిపోతే ప్రభుత్వం తరఫున వచ్చే ఆర్థిక సహాయం కరువైందని, వివాహ కానుక ఇలాంటి క్లెయిమ్స్ ఎన్నెన్నో పెండింగ్లో ఉన్నాయని పెండింగ్ ఉన్న క్లెయిమ్స్ తక్షణమే పరిష్కరించాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఎమ్మార్వోకు ఇళ్ల స్థలాల దరఖాస్తులు, సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్వో సానుకూలంగా స్పందిస్తూ ఇళ్ల స్థలాల వెబ్సైట్ ఓపెన్ అయ్యిందని, అర్హులైన పేద ప్రజలందరూ ఆన్లైన్లో అప్లికేషన్ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్ల అర్జున్‌రావు, మడగల రమణ, సమ్మి సత్యనారాయణ, బర్లంకి లక్ష్మీనారాయణ, దేవి అమ్మ, జ్యోతి, వెంకటలక్ష్మి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పై సమీక్ష

విశాలాంధ్ర-లింగపాలెం: పుప్పాలవారిగూడెంలో జరుగుతున్న రీసర్వేపై తహసీల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో లింగపాలెం రెవిన్యూ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ నాగబాబు, ఆర్ఐ మాణిక్యాలరావుతో తహసీల్దార్ చర్చించారు. పుప్పాల వారిగూడెంలో 651 ఎకరాల భూములు ఉన్నాయని, వీటిలో 450 ఎకరాలకు పైగా రీసర్వే జరిగిందని తహసీల్దార్ తెలిపారు. 12 మంది రెవెన్యూ సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి సర్వే నిర్వహిస్తున్నారని, ఒక్కొక్క బృందంలో నలుగురు సభ్యులు ఉన్నారని తెలిపారు. రీ సర్వేపై ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును స్వీకరించి వాటిని పరిష్కరిస్తున్నట్లు వివరించారు. రీసర్వేలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తహసీల్దార్ అన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో తిరిగి భూమి వివాదాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు దీనికి సహకరించాలని కోరారు.

యోగా రిజిస్ట్రేషన్లపై కార్యదర్శులు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర -లింగపాలెం: యోగ చేసేవారి జాబితాను పంచాయతీల వారీగా నమోదు చేసే కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని ఎంపీడీవో వాణి ఆదేశించారు. దీనికి సంబంధించి లింగపాలెం మండల పరిషత్ కార్యాల యంలో సచివాలయ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష నిర్వహించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు యోగాను ప్రతిష్టాత్మ కంగా తీసుకున్నాయని గ్రామాల్లోని ప్రజలకు దీనివల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. వారిని యోగా చేసేందుకు సన్నద్ధం చేయాలని కార్యదర్శులకు తెలిపారు. మండలంలో ఇప్పటికీ 9వేల మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మరో 11 వేల మంది యోగా చేయటానికి ముందుకు వచ్చి రిజిస్ట్రేషన్లు చేయించు కునే ప్రక్రియను కార్యదర్శులు బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో జరిగే యోగ పోటీలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-టి నరసాపురం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయ పాలకులు ఆర్. కిషోర్ తెలిపారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి విజ్ఞాన తరగతుల్లో విద్యార్థులకు కథలు, కథనాలతోపాటు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు బాల్యం నుంచే పుస్తక పఠనం అలవరచుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో యోగాంధ్ర పోటీలు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నాలుగు రోజులపాటు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు యంపిడివో కె. కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం కొయ్యలగూడెం యంపిడివో కార్యాలయంలో మండలస్థాయి యోగాంధ్ర పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 2వ తేదీ నుండి 6వతేదీ వరకు మండలస్థాయిలో వివిధ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సోమవారం సోలో యోగాసనాలు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, మెడిటేషన్ లో పోటీలు నిర్వహించామన్నారు. మండలంలో యోగాభ్యాసన కార్యక్రమంలో 31,675మందిని భాగస్వాములను చేయాలనే లక్ష్యంగా తీసుకొని ఇంతవరకు 24,598 మందిని రిజిష్టర్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యంఇఓ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చాలి

విశాలాంధ్ర-ఏలూరు: కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల తహసీల్దారు కార్యాలయాల ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఏలూరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని, ఇంటి స్థలం ఇచ్చేంతవరకు పోరాడతామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఏడాది పూర్తయినా ఇంతవరకు ఒక్క పథకాన్ని ప్రారంభించకపోవ డం ప్రజల పట్ల కూటమి ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యపూరి తంగా ఉందో స్పష్టం అవుతుందని విమర్శించారు.

సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే ప్రజలందరినీ సమీకరించి ఈ ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరం ఏలూరు మండల తహశీల్దార్ శేషారావుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, కౌన్సిల్ సభ్యులు కొల్లూరి సుధారాణి, 29వ డివిజన్ కార్యదర్శి గొర్లి స్వాతి, ఉప్పులూరి లక్ష్మీ, కొండేటి రాంబాబు, మేరీ, చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కడుపు కన్నయ్య, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా నాయకుడు మంద క్రాంతి కుమార్, బేతా శంకర్, మూర్తి, కర్రి పార్వతి, అక్కిరెడ్డి లావణ్య, పిచ్చుక లక్ష్మి, లిఖిత, సింహాచలం, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, దుర్గ, నరసింహారావు, నాగ వెంకటలక్ష్మి, రమణ, దుర్గ, లలిత, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు రూరల్ : ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా గ్రామీణ ప్రాంతాల పేదలకు 3 సెంట్లు ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి

వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బికేఎంయు ఆధ్వర్యంలో చాటపర్రు ఏలూరు రూరల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి, బికేఎంయు ఏలూరు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి.కిషోర్, బి.కె.ఎం.యు. ఏలూరు మండల కార్యదర్శి పొటేలు పెంటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గత ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిందన్నారు. వాటిలో ప్రధానంగా సూపర్ సిక్స్ పథకాలు అదిగో అమలు చేస్తున్నాము ఇదిగో అమలు చేస్తున్నాము అని ప్రచారం చేస్తున్నారు తప్ప ఇంతవరకు అమలు కావడం లేదన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు మాత్రమే పెంచిందన్నారు. సంవత్స రానికి మూడు ఉచితగ్యాస్ సిలిండర్లు ప్రకటించినప్పటికీ, గ్యాస్ సిలిండర్ల డబ్బులు ఖాతాదారులకు జమ కావడం లేదని అన్నారు. ఈ ధర్నాలో చేతి వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుగ్గల ప్రభాకర్, ఏఐటీయూసీ నాయకులు బి. జగన్నాధరావు, బి.యేసు రత్నం, బి. రాము, కె.మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని సీపీఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు విమర్శించారు. ఇల్లు లేని పేదలకు

పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మండల వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మాటూరి ధర్మయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాలో టీవీఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సమగ్రంగా అమలు చేయకపోతే కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరిం చారు. కోనేరు రంగారావు కమిషన్ అమలు చేయటం ద్వారా కామవరపుకోట, టీ నర్సాపురం మండలాల సరిహద్దు ప్రాంతంలోని భూములు పేదలకు పంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీపీఐ ప్రతినిధి బృందం తహసీల్దార్ ఎలీషాకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, రైస్‌మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బివి రాఘవులు, కోశాటి వెంకటేశ్వరరావు, పరస శ్రీను, నల్లమోతుల అప్పన్న, బాలిన రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడు : మండల ప్రధాన కేంద్రం వేలేరుపాడు నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు

చేయాలని, పోలవరం నిర్వాసితులకు పూర్తి ప్యాకేజీలు అందించి పునరావాసం కల్పించాలని, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు సబ్సిడీతో అందించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గోదావరి వరదలకు ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, నాయకులు పిట్టా వీరయ్య, మడివి కామయ్య, కురిమేళ వెంకటేశ్వర్లు, బంధం నాగేశ్వరరావు, కంకాల గంగరాజు, బంధం అర్జున్, బుడిబుడి జానుబాబు, సోడే ప్రసాద్, సోడే సత్తిబాబు, సోడే చిన్నమ్మి, కారం రాజమ్మ, బంధం జానకి, బంధం చుక్కమ్మ, మడకం దుర్గారావు, కరక ముత్యాలు, బంధం పెద్ద నాగేశ్వరరావు, తాటి దుర్గారావు, నారాయణ, పండ హుస్సేన్, పాపారావు, ధర్మరాజు, పెడకం వెంకటేష్, భీమయ్య, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

ద్వారకా తిరుమల: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి స్థలం లేని పేదలకు 2 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి స్థలము, రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు

చేయాలని బికెఎంయు ఏలూరు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బికెఎంయు ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ధర్నాను ఉద్దేశించి బండి వెంకటేశ్వర రావు, సీపీఐ ద్వారకా తిరుమల మండల కార్యదర్శి గోలిమే బాలయేసు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిందన్నారు. ప్రత్యేకించి రూరల్ ప్రాంతాల్లో పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు మాత్రమే పెంచిందని అన్నారు. సంవత్సరానికి మూడు ఉచితగ్యాస్ సిలిండర్లు ప్రకటించినప్పటికీ, గ్యాస్ సిలిండర్ల డబ్బులు ఖాతాదారులకు జమ కావడం లేదని అన్నారు. ధర్నాలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జేవీ రమణరాజు, సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యడ్లపల్లి రమేష్, పెండ్లి భూషణం, యడ్లపల్లి లక్ష్మి, కొప్పుల కృష్ణ, ఏపూరి భూలక్ష్మి, కొత్తపల్లి నాగరాజు, గంజి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : మండల కేంద్రమైన కొయ్యలగూడెం తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ, వ్యవసాయ కార్మిక

సంఘ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు ఆంజనేయరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు ప్రభుత్వం పట్టణాలలో రెండు సెంట్లు భూమి, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు భూమి ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షలు మంజూరు చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ 6 పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ చెల్లన్న దొరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చింతలపూడి దుర్గా రావు, సీపీఐ సీనియర్ నాయకులు దుగ్గిరాల నారాయణరావు, కరటూరి దుర్గమ్మ, బల్లె అచ్చయమ్మ, ఎర్రావుల గాంధీ, వాగు వెంకటరత్నం, షేక్ బాజీ, వామిశెట్టి శీను, షేక్ రహీం, మోటూరి నారాయణరావు, కానూరు ఆదినారాయణ, గండు బోయిన కాశీ, రెడ్డి లక్ష్మి, జట్టు యూనియన్ సభ్యులు వెలగల రామారావు,మట్టా రామకృష్ణ, వెలగల నాని, పులపాకుల రాంబాబు, శివ, అయినపర్తి మహేష్, పులపాకులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం: అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బా రావు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం

వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెట్లు ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు ఇవ్వాలన్నారు.ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ అయితం సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఆరేటి మృత్యుంజయరావు, మండల కార్యదర్శి నెక్కంటి క్రాంతి కుమార్, సాన బోయిన ఫణి రాజు మాట్లాడారు. కార్యక్రమంలో పాలా పెద్దిరాజు, మరడాని లక్ష్మీ, కొల్లు గౌరీ, సత్యవతి, మజ్జి సరస్వతి, వై. లక్ష్మీ, అందే పద్మ, ఎం.సీతమ్మ, రాగోలు చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు: యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం భూసేకరణ చేసి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ పెంటపాడు మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు

ప్రభుత్వాన్ని కోరారు. పెంటపాడు తహసీల్దార్ కార్యాల యం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సిహెచ్ సీతారత్నంకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి లక్ష్మణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం పెంటపాడు మండలంలో పెంటపాడు, జట్లపాలెం, వల్లూరుపల్లి, బిల్లగుంట, బి.కొండేపాడు, కస్సా పెంటపాడులో అర్హులను గత ప్రభుత్వం గుర్తించి పట్టాలు ఇవ్వడానికి సిద్ధం చేశారని,స్థలాలు ఇవ్వలేదన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కొరకు జీవో విడుదల చేసిందని తెలిపారు. భూసేకరణ త్వరగా చేసి పేదకు సొంత ఇంటి కల నెరవేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వంక అప్పారావు, బందారు శ్రీనివాసరావు, కొణతాల నాగరాజు, ఎం. రాజేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కుక్కునూరు : ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందించడంలో

కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య విమర్శించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది

మిగతా 4లో..

సొంతింటి కల నెరవేర్చాలి

(3వ పేజీ తరువాయి)

కావస్తున్నా సూపర్ సిక్స్ పథకాల అమలుపై కూటమి ప్రభుత్వానికి ఊసేలేదని విమర్శించారు. గత ఏడాది దీపావళి పండుగ రోజున ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ పథకం క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదన్నారు. లబ్ధిదారులు సబ్సిడీ నోచుకోక తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. రాబోయే వర్షా కాలం దృష్ట్యా సంభవించే గోదావరి వరద ముంపుపై అధికారులు సమీక్ష నిర్వహించి, వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ముంపు ప్రజలను సురక్షిత ప్రాంతాల తరలింపునకు చర్యలు చేపట్టాలని లక్ష్మయ్య కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కుక్కునూరు తహసీల్దార్ రమేష్ బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరకా శ్యామల, వరసా పాపారావు, దేవయ్య పాల్గొన్నారు.

భీమవరం: అర్హులందరికీ ఇళ్లు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓ నంబరు 23ను తక్షణమే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భీమవరంలో ఇళ్ల

స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని, ఇళ్ళ స్థలాల వ్యక్తిగత అర్జీలను తహసీల్దార్ ఆర్. రాంబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి పేదలసొంత ఇంటి కల నెరవేరుస్తాం అన్న హామీ ఎప్పటికి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. సొంత ఇళ్ళు లేని పేదలు చాలీచాలని ఆదాయాలతో నెలకు ఐదు నుంచి ఆరు వేల రూపాయలు ఇళ్ళ అద్దెలు చెల్లించలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. భీమవరం పట్టణం, మండలంలోని గ్రామాల సచివాలయా ల్లోనూ, తహసీల్దార్ కార్యాలయంలోనూ, కలెక్టరేట్ లోను ఇళ్ల స్థలాలకై సీపీఐ ఆధ్వర్యంలో అర్జీలు సమర్పించామని వాటిని ఆన్‌లైన్ చేశారని వారిలో అర్హతలున్న వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తిరుమాని కామేశ్వరరావు, నాయకులు పోతుల యాకోబు, పాలా త్రిమూర్తులు, పాదం అప్పారావు, పాదం అప్పుల నర్సమ్మ, బబ్లు, సన్యాసమ్మ, వడ్డాది దుర్గ, కె.శేఖర్, పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

ఉండి : అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వటంలోనూ సూపర్ సిక్స్ పథకాలను అమలు

చేయడంలోనూ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాల అమలు కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎలక్షన్ డి.టి. సంధి రత్నకుమార్ కు అందజేశారు. రత్నకుమార్ మాట్లాడుతూ డిమాండ్లను ఉన్నత అధికారుల దృష్టి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కలి శెట్టి వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి జూన్ 4వతేదీకి సంవత్సరం కావస్తున్నా హామీల అమలు ఊసే లేదని విమర్శించారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని వెంకట్రావు డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు సనపల శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల ఓట్లు కావాలి గాని పేదలకు గూడు, నీడ కల్పించకపోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మహాదేవపట్నం శాఖ కార్యదర్శి కోన గొల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తమరాని శ్రీనివాస్, పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మందికి ఇంటి

స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించేందుకు రూ.1 లక్షా 80వేలు ఇస్తానని చెప్పి నివాసాలకు అనుగుణంగా లేని స్థలాలు కేటాయించారన్నారు. ఇప్పటికీ ఆ ప్రాంతాల్లో నివాస స్థలాలు ఏర్పాటు చేసుకోలేదని, ఇప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పట్టణాల్లో నివాసయోగ్యంగా ఉండే స్థలాలలో రెండు సెంట్లు స్థలం, గ్రామాల్లో మూడు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఇవ్వాలన్నారు. కూటమి పక్షాలు ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కుంచె వసంతరావు,గొలిమే బాలయేసు, మిట్టా రామారావు, హనుమంతు, కుంచె పాప తదితరులు పాల్గొన్నారు.

తణుకు: అర్హులైన పేదలందరికీ పట్టణాలలో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలం

కేటాయించాలని,ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఇవ్వాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ అశోక్ వర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికా రంలో చేపట్టిన తర్వాత ఎన్నికల వాగ్దానాలను విస్మరించిందన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ పట్టణాలలో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు,ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిందని, హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పి.దత్తాత్రేయ ప్రసాద్, పుట్టా అమ్మిరాజు, పులవర్తి సత్యనారాయణ, రాజశేఖర్‌పతి, బొద్దాని మురళి,తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కోసం ప్రజల ఇక్కట్లు

విశాలాంధ్ర -నూజివీడు : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో ప్రధాన గ్రామా లకు అను బంధంగా ఉన్న శివారు గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, అలాంటి ప్రాంతాలను

అధికారులు గుర్తించి ప్రజలకు రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ నూజివీడు సమితి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు నిమ్మగడ్డ నరసింహా, మదుపల్లి నాగేంద్రరావు మాట్లాడుతూ నూజివీడు మండలం గొల్లపల్లి శివారు వేంపాడు అగ్రహారం, ముక్కొల్లుపాడు శివారు నెహ్రూనగరం, యనమదల శివారు రేగుంట, పల్లెర్లమూడి శివారు శోభానపురం తదితర గ్రామాల ప్రజలు రేషన్ దుకాణాలకు వెళ్లాలంటే 5-7 కిలోమీటర్ల దూరం ఉందని అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో ప్రజలకు రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులకు ముందస్తు పక్కా ప్రణాళిక లేకపోవ డంతో పేదలకు రేషన్ సరుకులు పంపిణీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బొప్పుడి రాంబాబు, ఆకునూరి విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం మెరుగు

విశాలాంధ్ర - నరసాపురం: యోగాతోనే ఆరోగ్యాన్ని కాపాడుకో వచ్చని మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు, సూచనల మేరకు సోమవారం మున్సి పల్

ఓపెన్ హాల్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో మాట్లాడారు. యోగా ప్రయోజ నాలు అపార మైనవి, విస్తృతమైనవ న్నారు. క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల శారీరక బలం, సమతుల్యత మెరుగు పడతాయన్నారు. ఈ నెల 21 నుంచి జూన్ 21వరకు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యోగ గురువులు, మునిసిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-ఏలూరు: దోమలు వ్యాప్తిచెందకుండా తద్వారా జిల్లాను మలేరియా రహిత జిల్లాగా మార్చాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. సోమవారం చింతలపూడి తహశీల్దారు కార్యాల యంలో ఈనెల 30వ తేదీ వరకు నిర్వహించే

మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా ముద్రించిన మలేరియా మాసో త్సవ గోడ పత్రికలను, కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ థాత్రిరెడ్డి మాట్లా డుతూ గ్రామాల్లో ఇంటిపరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడా లన్నారు. నిల్వనీటిలో దోమలు వృద్ధిచెందకుండా మందులు స్ప్రే చేయాలన్నారు. డ్రై డే లను పాటిస్తూ నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్.మాలిని, చింతలపూడి సబ్ యూనిట్ మలేరియా అధికారి ఎన్.ఏ. ప్రసాద్, రాఘవాపురం, ఎర్రగుంటపల్లి వైద్యాధికారులు పాల్గొన్నారు.

చిన్నారులకు నృత్య కృష్ణవేణి అవార్డులు

విశాలాంధ్ర - గణపవరం:భారతీయ సాంస్కృతిక వారసత్వం ప్రతిరూపం కూచిపూడి నృత్య మహోత్సవం గ్లోబల్ తెలుగు అకాడమీ, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, తెలంగాణ అసోసియే షన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా,యన్ టీ ఆర్ జిల్లా ప్రభుత్వ యంత్రాం గం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ



సౌజన్యంతో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిందని దీనిలో 116 బృందాలు 1008 మంది కళాకారులు పాల్గొన్నారని, ఈ పోటీల్లో విజయం సాధించిన గణపవరం గ్రామంలో గల శ్రీ శివ కూచిపూడి నాట్య అకాడమీ గురువు గొల్లపల్లి ఝాన్సీనాగమల్లిక తెలిపారు. ఈ ప్రదర్శనలో గణపవరం గ్రామానికి చెందిన గురువు ఝాన్సీ నాగ మల్లికి విజయనర్తన బిరుదు ప్రదానం చేశారు. వీరి శిష్యులు పుప్పాల ప్రజ్ఞ, సలాది మనోజ్ఞ, మంగిన వెంకటవైష్ణవి, బొబ్బిలి శ్రీనవ్య, సలాది అఖిల, శ్రీకాకులపు అక్షయ, ఎడ్ల నవనీతరమణి, గొల్లపూడి జాహ్నవిలకు "నృత్య కృష్ణవేణి" అవార్డులు సాధించిన సందర్భంగా వీరికి ప్రముఖులు అభినందనలు తెలిపారు.

శ్మశాన వాటికకు స్థల సేకరణ చేయించండి

-తమ్మిలేరు కాజ్ వే ఎత్తు పెంచాలి

-గురుభట్లగూడెం రోడ్డు గుంతలుపూడ్చాలి

విశాలాంధ్ర -చింతలపూడి: శివపురం గ్రామంలో నేటికీ స్మశాన వాటిక లేక ప్రజలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావని సీపీఐ నాయకులు ఈవి శ్రీనివాస రావు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన చింతలపూడిలో జిల్లా

కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివపురం గ్రామంలో స్మశాన వాటిక లేక వర్షాకాలంలో ప్రజలు పడే అవస్థలు వర్ణనాతీతమన్నారు. వెంటనే స్మశాన వాటిక సేకరణ చేయించాలని కోరారు. శివపురం, చిన్నంపేట గ్రామాల మధ్య ఉన్న తమ్మిలేరు కాజ్వే ఎత్తు తక్కువగా ఉండటం వలన వర్షాకాలంలో పదేపదే రోడ్లు తెగిపోతున్నాయని అన్నారు. శివపురం గ్రామం ముంపునకు గురవుతుందని, రోడ్డు పదేపదే గండిపడటం వలన స్కూల్, కాలేజీ విద్యార్థులు, వ్యవసాయం చేస్తున్న వేలాదిమంది రైతులు, కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన తమ్మిలేరు కాజ్వే ఎత్తు పెంచాలన్నారు. చింతలపూడి నుండి గురుభట్లగూడెం వెళ్లే రోడ్డు గోతుల మయంగా ఉందని గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆ రహదారిలో ప్రయాణించడానికి అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరారు.

భీమవరం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.12(1744533)/2019/డి.బి. తేది: 31-05-2025

భీమవరం పురపాలక సంఘ పబ్లిక్ హెల్త్ విభాగమునకు కన్వెన్షనల్ ఫాగింగ్ మిషన్ (హెవీ) సప్లై మరియు డెలివరీ చేయుటకు గాను **అంచనాలు రూ. 4,50,000/-లు** పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు గాను **టెండరు ధరావత్తు సొమ్ములు : రూ. 10,000/- మరియు టెండరు షెడ్యూల్ ఖరీదు రూ. 1,000/- లు** డిడి రూపములో / భీమవరం మున్సిపల్ ఖజానా యందు జమచేయవలెను. కాంట్రాక్టరు అర్హత : Manufacturers/ Authorised Dealers having MOU with Manufacturers having below mentioned technical specifications of the Item. Supply and Delivery of Conventional Fogging Machine (heavy)of capacity 100 Ltrs Tank, 50 to 100 Ltrs Chemicals Per Hour (flow Rate), 15ltrs capacity petrol tank with ISO certified and manufactured in India. **టెండరు షెడ్యూల్ కొరకు చివరి తేది 04-06-2025, టెండర్లు మున్సిపల్ కార్యాలయములో సమర్పించుటకు చివరి తేది. 05-06-2025. టెండర్లు ఓపెన్ చేయు తేది. 05-06-2025.** మరిన్ని విషయములకై శ్రీ కమీషనరు, భీమవరం పురపాలక సంఘం సెల్: **9849906540** వారిని సంప్రదించగలరు.

కమిషనరు,
భీమవరం పురపాలక సంఘం

గురుకుల కాంట్రాక్టు సిబ్బంది రెన్యువల్స్ జరిగేనా

విశాలాంధ్ర -ముదినేపల్లి : ప్రతిభావంత మైన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు పేద , మధ్యతరగతి విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాసంస్థల్లో జేఎల్స్ , పిజిటి , టిజిటి మొదలైనవారు కనీస వేతనంతో పనిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 800 మందికి పైగా కాంట్రాక్టు పద్ధతిలో సొసైటీ ఆధీనంలో పనిచేస్తున్నారు. ఈ బోధన సిబ్బందికి ప్రతి ఏటా విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ రెన్యువల్స్ చేయక పోవడంతో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఆందోళన చెందకతప్పడం లేదు. ప్రతి ఏటా ఈ సిబ్బందిని పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గురుకులాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 9:30 వరకు పనిచేస్తున్న సిబ్బందికి తక్షణం పది రోజుల గ్యాప్‌తో ఈ సంవత్సరం రెన్యు వల్స్ ఇప్పించి జీతాలు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పేదవాడి సొంతింటి కల సాకారంకు సీపీఐ ధర్నా

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్రంలో పేదవాడి సొంత ఇంటి కల సహకారం కొరకు ప్రభుత్వం వేగవంత మైన చర్యలు చేపట్టి పల్లెలో మూడు సెట్లు ఇంటి స్థలం మంజూరు చేసి, నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని సిపిఐ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కె నాగబాబు మండల కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీల్లో భాగంగా పేదవాడి సొంతింటి కల సాకారం కాబోతుందని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మంత్రి మండలి సమావేశం నిర్వహించి పల్లెలో 3 సెంట్లు పట్టనా ల్లో 2 సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేస్తామని. ఇంటి నిర్మాణానికి 4లక్షలు అందిస్తున్నామని ప్రకటించారు. ఇంటి నిర్మాణ ఖర్చులు పెరిన రీత్యా రూ. 5 లక్షలు ఇవ్వాలని లబ్ది దారుల పక్షాన సిపిఐ ప్రభుత్వాని కోరుతూ సిపిఐ పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది పేదలకు ధరఖస్తులు అందించి. అర్జీలు పూర్తి చేసి సంబంధిత అధికారులకు అందించి ఇళ్ల స్థలాలు మంజూరి కొరకు దరఖాస్తులు చేయించింది. రాష్ట్ర ప్రభుత్వం క్రియాశీలక నిర్ణయాలు తీసుకోనందున సిపిఐ పార్టీ సోమవారం అన్ని మండల కార్యా లయాల దగ్గర ధర్నాలు నిర్వహించాలని రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చింది. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీల కొన్ని కాలనీలు నిర్మాణానికి అనుకూలంగాలేని అంశాలు నెలకొన్నాయిని. మరికొన్ని కాలనీలు లబ్ధిదారుల ఉపాధికి సుదూరంగా ఉండటంతో వారికి కేటాయించిన స్థలాల్లో ఇల్లు నిర్మాణానికి ఆసక్తి చూపట్లేదు అని నాగబాబు వివరించారు. అంతే కాకుండా గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా పట్టాలు పంపిణీ చేసిన లబ్ధిదారులకు స్థలాలు కేటాయించి చూపించలేదని లబ్ధిదారులు వాపోతున్నారు అని పేర్కొన్నారు. ఉప్పలగుప్తం మండల అధికారి వారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుడిపూడి సత్య నారా యణ, అయితాబత్తుల సుబ్బారావు, యాళ్ళ రామారావు, ఇళ్ల ఏడుకొండలు, వీరవెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లింగనిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన : ఆర్డీవో

విశాలాంధ్ర - పెద్దాపురం : గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని పెద్దాపురం ఆర్డీఓ కె శ్రీరమణి ఆదేశించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ ఛాంబర్లో సోమవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పి సరిత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణ పరీక్షలకు ఉపయోగించడం చట్టరీత్యా నేరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ శ్రీరమణి హెచ్చరించారు. డాక్టర్ సరిత మాట్లాడుతూ పెద్దాపురం డివిజన్ పరిధిలో 40 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్, రెన్యూవల్, డెకాయ్ ఆపరేషన్లు ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. మొదటి సారి తప్పు చేసిన వారికి చట్ట ప్రకారం మూడేళ్ల పాటు జైలు శిక్ష, రూ.10 వేలు అపరాద రుసుము, రెండవ సారి తప్పు చేస్తే ఐదేళ్ల పాటు జైలు శిక్ష, రూ.50 వేలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. చట్టంపై అవవగాహనకై 715 సచివాలయ కేంద్రాల్లో ఫ్లెక్స్ బ్యానర్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వైద్యులు అనూష, సత్యవంశి, రాజేశ్వరి, న్యాయవాదులు కందుల వెంకటాచలం, సత్యరవికుమార్, ఎన్జీఓ సభ్యులు వాసవి, వైద్య సిబ్బంది రమణ మ్మ, వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా దోహదం

విశాలాంధ్ర - కాకినాడ : శారీరక, మానసిక ఆరోగ్యం వెల్లివిరిసే సమాజ సాధనకు యోగ, ధ్యాన ప్రక్రియలను ప్రతి ఒక్కరూ నిత్య జీవన సరళిగా అనుసరించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర విభాగం చైర్మన్ యార్లగడ్డ ధశరధ రామారావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉద్యమస్థాయిలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సమాచార పౌర సంబంధశాఖ, రెడ్ క్రాస్ సొసైటీ, ఆయుష్ జిల్లా విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రాజాటాంక్ ఆవరణలోని రెడ్ క్రాస్ యోగా కేంద్రంలో గత వారం రోజులుగా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న యోగా శిక్షణా తరగతులు సోమవారం ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర విభాగం చైర్మన్ వైడి రామారావు ముఖ్య అతిథిగాను, ఆయుష్ జిల్లా విభాగం వైద్యాధికారి డా ఎంఎస్ ఆలీ, జిల్లా సమాచార పౌరసంబంధ శాఖ డిప్యూటీ డైరక్టర్ డి నాగార్జున విశిష్ట అతిధులుగా హాజరై యోగా శిక్షణ పూర్తి చేసుకున్న జర్నలిస్టులను అభినందించారు. ముఖ్య అతిథి వైడి రామారావు మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఉద్దీపన చేసి మనిషి పరిపూర్ణ వికాసానికి యోగా, ధ్యాన ప్రక్రియలు దోహదం చేస్తాయన్నారు. కాకినాడలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రాజాటాంక్ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగా కేంద్రం నిర్వహిస్తున్నామని, ఈ కేంద్రంలో ఎంతో మందిని యోగా మాస్టర్ ట్రైనీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. వారం రోజుల పాటు రెడ్ క్రాస్ యోగ కేంద్రంలో శిక్షణ పొందిన జర్నలిస్టులను అభినందిస్తూ, సమయానికి తిండి, నిద్ర లేకుండా, నిత్యం వత్తిడితో పనిచేస్తున్న జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకు నేందుకు యోగ, ధ్యాన ప్రక్రియలను నిత్యం కొనసాగించాలని కోరారు. ఆయుష్ జిల్లా విభాగ వైద్యాధికారి డా ఎంఎస్ ఆలీ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మండల, గ్రామ స్థాయి నుండి యోగ శిక్షణా కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా వారం రోజుల పాటు జర్నలిస్టులకు కూడా శిక్షణ పొందడం ముదాహమన్నారు. సమాచారశాఖ డిప్యూటీ డైరక్టర్ డి నాగార్జున మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జర్నలిస్టుల కొరకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను వారం రోజుల పాటు విజయవంతంగా నిర్వహించామని, ఉత్సాహంగా పాల్గొన్న జర్నలిస్టులందరికీ తెలియజేశారు. అలాగే శిక్షణా కార్యక్రమాల నిర్వహించేందుకు అన్ని విధాల సహకారం అందించినందుకు జిల్లా రెడ్ క్రాస్, ఆయుష్ విభాగాలకు, శిక్షణా తరగతులు నిర్వహించిన యోగా గురువు రమా పల్లవికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిస్ట్ల కొరకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి నందుకు జిల్లా కలెక్టరు, సమాచార శాఖ అధికారులకు, అందుకు వసతులు కల్పించిన రెడ్ క్రాస్, ఆయుష్ విభాగాలకు జర్నలిస్ట్లు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అధికారి సి బాబూరావు, జర్నలిస్ట్ ప్రతినిధులు ఆర్ రాజేష్, ఎస్ శివన్నారాయణ రెడ్డి, ఎ సూర్యనారాయణ, కె శ్రీనివాస్, పి శ్రీను, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ

విశాలాంధ్ర - కాకినాడ : పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి- జిల్లా ఎస్పీ అన్నారు. పీజీఆర్ఎస్లో 54 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలిపారు. ప్రజల నుంచి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

మధ్యాహ్న భోజన సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక శ్రీరామారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ లో జిల్లా విద్యాశాఖ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కుక్ కం హెల్పర్స్ శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నిర్వహించ చిన కుక్ కం హెల్పర్స్ కార్యక్రమ కోర్స్ డైరెక్టర్, ఎంఈఓ ఎన్ చెత్త రెడ్డి మాట్లాడుతూ కుక్ కం హెల్పర్స్ అంతా పాఠశాల రీ ఓపెనింగ్ సమయానికి ముందు రోజే సామాగ్రి, వాటర్ ట్యాంక్ శుభ్రం చేయాలని సూచించారు. జిల్లా ఎండిఎం కోఆర్డినేటర్ డి రామకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ మండలంలో ఎంఈఓ, సిబ్బంది పనితీరును ప్రశంసించారు. అన్ని ఎండిఎం బిల్లులు సకాలంలో పంపించడంతో అనపర్తి మండలం మొదటి స్థానంలో ఉందని చెప్పారు. ఎండిఎం స్టేట్ రిసోర్స్ పర్సన్ కృష్ణవేణి మాట్లాడుతూ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ ఫైర్ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఇతర అంశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం శివారు రామేశ్వరంపేట సెంటర్లో గండేపల్లి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు కుంచే రాజా విగ్రహ దాత సుమారు నాలుగు లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం బాబూ జగ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలతో నివాళులర్పించారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూబాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీకుంచే రాజా, ఎమ్మార్పీఎస్ నాయకులు సీనియర్ న్యాయవాది కొండేపూడి ఉదయ్ కుమార్, డాక్టర్ కొండేపూడి రాజాజీ, గండేపల్లి, జగ్గంపేట మండలాలటిడిపి అధ్యక్షుడు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణ, కొండేపూడి రాహుల్, బొల్లంరెడ్డి రామకృష్ణ, అల్లం గోవిందు పాల్గొన్నారు.

జల్లిసీమ యాత్ర స్పెషల్ బస్సులు ప్రారంభం

విశాలాంధ్ర - కొవ్వూరు : భక్తుల ఆదరణతో కొవ్వూరు ఆర్టీసీ డిపో నుండి జల్లిసీమ యాత్ర స్పెషల్ బస్సు సర్వీసును అందించడం జరుగుతుందని కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వై వి వి ఎన్ కుమార్ అన్నారు. సోమవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి జల్లిసీమ యాత్ర స్పెషల్ బస్సును ఆర్టీసీ డిపో మేనేజర్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్లిసీమ యాత్ర స్పెషల్ బస్సు ద్వారా ఏడు ఆలయాలు దర్శన ఉంటుందన్నారు. సత్య రామేశ్వరం, రామలింగేశ్వర స్వామి, గునుపూడి, సోమేశ్వర స్వామి, యనమదురు, శక్తిపీఠం, భీమవరం, మావుళ్ళమ్మ ఆలయం, బలుసు మూడి, దత్త అష్టలక్ష్మి ఆలయం,పెద అమిరం, జైన్ మందిరం, కాళ్ళకూరు, శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం లను దర్శించడం జరుగుతుందన్నారు . యాత్రికుల ఆదరణతో జూన్ 14అరకు అందాల సోయగాలు స్పెషల్ బస్సు సర్వీసును అందించడం జరుగుతుందని ఉత్సాహం ఎంతమైనా యాత్రికులు కొవ్వూరు ఆర్టీసీ డిపో నందు సంప్రదించగలరని కోరారు ఈ కార్యక్రమంలో ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు

ప్రతి సమస్య పరిష్కరించాలి : కమిషనర్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించే ప్రతి సమస్యా పరిష్కరించాల్సిందేనని కమిషనర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 25 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 10, రెవెన్యూకి సంబంధించి 2, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 4, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి7, వార్డు సచివాలయాలకు సంబం ధించి 2 ఉన్నాయి. అర్జీదారులు తెలియజేసిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన పరిష్కారాన్ని అందించేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా అధికార యంత్రాంగానికి కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రెటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ(ఇంజనీరింగ్) ఎం.టీ.హెచ్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ప్రమాణ స్వీకారానికి తరలిన నేతలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రివర్యులు కేఎస్ జవహర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు జరగడంతో సోమవారం కొవ్వూరు పట్టణంలోని తన నివాసం నుండి ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ అభిమానులతో కలిసి బయలుదేరారు. అభిమాన నాయకుడు కేఎస్ జవహర్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించడంతో కొవ్వూరు పట్టణంలోని కేఎస్ జవహర్ నివాసం ప్రాంగణమంతా అభిమానులతో సందడి చేసింది. బాణా సంచా పేలుళ్లతో తీన్మార్ డబ్బులతో కేఎస్ జవహర్ ప్రమాణ స్వీకారానికి బయలుదేరారు. కొవ్వూరు పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి సుమారు 60 కారులతో నేతలు తరలి వెళ్లారు.

సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ సీపీవో పీ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

రేషన్ షాపులో నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర - రావులపాలెం : కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు. ఎండీయూ వాహనాల కోసం ఎదురు చూడాల్సిన అవసరం ఇకపై ఉండదని, దుకాణాల వద్ద సరుకులు అందుబాటులో ఉండటం వల్ల లబ్ధిదారులకు అనుకూలత ఏర్పడిందన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి పీజీఆర్ఎస్

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి రీడ్రెనల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని పెద్దాపురం ఆర్డీఓ అనంతరం ఆర్డీఓ శ్రీరమణి కె శ్రీరమణి అన్నారు. వారం వారం నిర్వహించే గ్రివెన్స్ కార్యక్రమంలో భాగంగా డివిజన్లో ఆయా మండలాల నుంచి ఏడు అర్జీలు అందినట్లు ఆమె తెలిపారు. స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో వచ్చే ప్రతీ అర్జీని ఆయా శాఖకు బదిలీ చేసి సమస్యను పరిష్కం చరిందకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఆయా సంబంధిత శాఖాధికారులకు ఆదేశించడం జరిగిందని ఆర్థిక ఏఓ మాధవరావు, డీటీ భానుకుమార్, సీడీపీఓ, ఉష అధికారులు పాల్గొన్నారు.

యోగాతో జీవన విధానం మెరుగు

విశాలాంధ్ర : తాళ్లపూడి : మనిషి జీవన ప్రమాణాలు పెంచి, జీవన విధానం మెరుగు పరిచేందుకు, యోగా ఉపయోగ కరమైందని ఎంపీడీఓ టి.బి.వి.రమణ పేర్కొన్నారు. తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయం లో యోగా అవగాహన ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా ఓ మతానికో ప్రాంతానికో చెందిన ప్రక్రియ కాదని, మన శరీర ఆరోగ్య పరిస్థితి మెరుగు అవ్వడానికి ఉపయోగ పడే కార్యక్రమం అన్నారు. స్థానిక ప్రజలు సహా ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమం లో యోగ ట్రైనర్ మారిసెట్టి ప్రసన్న కుమారి పలు ఆశనాలు వేసి వాటి ఉపయోగాలు తెలిపారు. క్రీడోపాధ్యాయులు టి. రామ చెల్లయ్య, జె.మోహన రావు, కె.జగదీష్, ఏ. విజయకుమార్, డి.వెంకటేశ్వ రరావు శ్రీలక్ష్మి, పి.లక్ష్మణ్ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించండి

విశాలాంధ్ర - ఆలమూరు : పేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు వంతున ఇళ్ల స్థలాలు ఇస్తామని, అదే విధంగా రూ.4 లక్షలతో ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్స రకాలం దాటినా ఇంతవరకు ఈ హామీ నెరవేర్చలేదన్నారు. మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు స్వీకరించగా వందలాది కుటుంబాలు ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నట్లు తేలిందన్నారు. ఇళ్ల కోసం దరఖాస్తు ఇచ్చిన వారి జాబితా తాము అధికారులకు అందజేస్తామన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఎన్నికల హామీ నెరవేర్చాలన్నారు. అలాగే ఇంటి నిర్మాణంలో రూ.5 లక్షలతో పాటుగా ఉచిత ఇసుకను అందించాలన్నారు. లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్‌లో తహసీల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఎంపీడీవో ఏ రాజుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వి శ్యామ్, జి రవికుమార్, తదితరుడు పాల్గొన్నారు.

పేదలకు గృహ వసతి కల్పించాలి : సీపీఐ

విశాలాంధ్ర - కాకినాడ : అర్హులైన పేదలందరికీ గృహ వసతి కల్పించాలని సీపీఐ కార్యదర్శి పెద్దిరెడ్డి రాము అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం ఉదయం 11 గంటలకు రామచంద్రపురం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వో కార్యాలయం అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అర్హులైన పేదలందరికీ పట్నాలలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ప్రభుత్వ హామీ ప్రకారంగా వెంటనే ఇల్లు స్థలాలు ఇవ్వాలని. గత ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి అవసరమైన చర్యలు (పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులకు స్థలాలు చూపించడం, గృహ నిర్మాణానికి హౌసింగ్ బోర్డు ద్వారా లోన్ ఇవ్వడం) తీసుకో వాలని, జగనన్న కాలనీలో పాఠశాలలు, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు మొదలగు మౌలిక వసతులన్నీ కల్పించాలని, తదితర డిమాండ్లపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం సిపిఐ నాయకులు ఎస్ శారదా దేవి, వి రాంబాబు, ర్యాలీ సత్తిబాబు, లబ్ధిదారులు కే దుర్గ, పి కృష్ణవేణి, జె వెంకటరమణ, టి లక్ష్మీకాంతం, డి కుమారి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం సిటీ : ప్రతి పేదవాడి కడుపు నింపాలానే ధ్యేయంతో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మార్గదర్శకాలకు అనుగుణంగా చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమానికి తిరిగి శ్రీకారం చుట్టడం జరిగిందని రాజమహేంద్రవరం అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలియచేసారు. సోమవారం ఉదయం నగరంలోని 11వ వార్డు, షాప్ నెంబర్ 22, వి ఎల్ పురం, తదితర ప్రాంతాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు అందించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి తెల్ల రేషన్ కార్డు దారులకు చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు అందచేస్తామని పేర్కొన్నారు. .ఈ అవకాశాన్ని ప్రతి తెల్ల రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవల సినదిగా ఆయన కోరారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలోని 105 చౌక ధర దుకాణాల ద్వారా 83,403 మంది తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయటం కోసం ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని తెలియజేశారు. గత ప్రభుత్వం ఎం.డి.యు వాహనాల ద్వారా నిత్యవసర సరుకులను పంపిణీ చేసేదని, దీనివలన లబ్ధిదారుడు తమ పనులను మానుకొని వాహనం రాక కోసం ఎదురుచూస్తూ ఎంతో విలువైన సమయాన్ని వృధా చేసుకునే వారని ఆయన అన్నారు. నగర పరిధిలో 7220 మంది 65 ఏళ్లు నిండిన వృద్ధులు, మంచానికే పరిమితం అయిన వారికి, దివ్యంగులకు ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఆయా రేషన్ డీలర్ల ద్వారా ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులతో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ భాస్కర్ రెడ్డి, అర్బన్ తహసిల్దార్ పాపా రావు, పౌర సరఫరాల అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు అధిక ప్రాధాన్యతనివ్వాలి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలతో పాటు, మీ సేవా పోర్టల్, 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వొచ్చే అర్జీలను అంతే ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో డీ ఆర్వో టి సీతారామ మూర్తి, ముఖ్య ప్రణాళిక అధికారి జేడి ఎల్ అప్పల కొండ, ఎస్డీసీ లు ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, టి. భాగ్యలక్ష్మి, డి ఎల్ డి వో లు పి వీణా దేవి ఏ స్లీవా రెడ్డి, తదిత రులు అర్జీలను స్వీకరిం చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ప్రజలు నుంచి స్వీకరించిన అర్జీలను హేతుబద్ధత కలిగి పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం అయ్యే అర్జీలు కేటగిరి వారీగా గుర్తించి నిర్ధిష్ట సమయంలో తగిన పరిష్కారం చూపాలన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో దోమల నివారణ

విశాలాంధ్ర - పెదపూడి : దోమల నివారణతో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చని దీనికి ముఖ్యంగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని డిప్యూటీ ఎంపీడీవో ఎం సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాండ్రేగులలో దోమల నివారణకు వివిధ మిశ్రమ క్రిమిసంహారిక మందు స్ప్రే చేయడం జరిగింది. ఇప్పటికే మండలంలో 14 గ్రామాల్లో స్ప్రే చేయడం జరిగిందని మరో నాలుగు గ్రామాల్లో స్ప్రే చేయడం జరుగుతుందని ఎంఎస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురుపూడి వీర వెంకట సత్యనారాయణ, ఈవో వై స్వరూపరెడ్డి, కూటమినేతలు పేకేటి శివరామకృష్ణ, పీవీవీ సత్యనారాయణ, ఎం విజయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సూర్యనారాయణ, ఆశ వర్కర్ పేకేటి రామలక్ష్మి, వేమగిరి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేగుళ్ల లీలాకృష్ణకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - రావులపాలెం : విజయవాడలోని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జనసేన పార్టీ నేత వేగుళ్ల లీలాకృష్ణకు మండలపేట నియోజకవర్గ ఇంచార్జ్ హోదాలో పదవిలోకి రాక ఆయనకు అభినందనలు తెలియజేశారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. సాధికారత, నిబద్ధత, ప్రజల పట్ల సేవా దృక్పథంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ పదవిలో ఆయన విశేష సేవలు అందిస్తారని నమ్మకమున్నది. ప్రజలకు మేలు కలిగే విధంగా నీటిపారుదల రంగంలో అభివృద్ధి కోసం ఆయన కృషి చేస్తారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. లీలాకృష్ణ విజయమే రాష్ట్రాభివృద్ధికి మేలుకలగాలన్నారు. పదవిలో విజయవంతంగా కొనసాగాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులు

విశాలాంధ్ర - కాకినాడ : పౌర గ్రంథాలయ శాఖా సంచాలకుల వారి ఆదేశములు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారి ఉత్తర్వులు ప్రకారం జిల్లా కేంద్ర గ్రంథాలయం, కాకినాడలో సోమవారం వేసవి విజ్ఞాన తరగతులు కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వర్ణాంధ్ర విజన్ 2047, స్వచ్ఛ భారత్ అనే అంశాలపై డ్రాయింగ్ పోటీలు ప్రముఖ చిత్రకారులు డ్రాయింగ్ ఉపాధ్యా యులు వీ చినబాబు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి ఇన్‌ఛార్జ్ ఖ కిషోర్ జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది ా రాజు, ాూ నాగేంద్ర కుమార్, ం వీర్రాజు, ఎ అరుణ, ఖ ప్రియ దర్శిని మరియు స్థానిక పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు 55 మంది పాల్గొనడం జరిగినది.

కాలువలు పూడిక తీయించాలని వినతి

విశాలాంధ్ర - సీతానగరం: ఉపాధి హామీ పథకం ద్వారా తొర్రిగడ్డ కాలువలు పూడిక తీయించాలని వినతి పత్రం సమర్పించిన తొర్రిగడ్డ బోర్డు సభ్యులు, ఇరిగేషన్ శాఖ ఏ ఈ శివ రామకృష్ణ. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎమ్ భారతిని తొర్రిగడ్డ పథకం ఛైర్మన్ వేగి శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ జగపతి రాజు, చినకొండేపూడి కాలువ ప్రెసిడెంట్ కొనే శ్రీను, ఇరిగేషన్ ఏ ఈ శివ రామకృష్ణ అత్యవసర సమావేశం అయ్యారు. దీనిలో భాగంగా తొర్రిగడ్డ కాలువ పురుషోత్తపట్నం నుండి మునికూడలి వరకూ గల 17 కిమి పొడవు ప్రధాన కాలువతో పాటు 8 చిన్న కాలువలో వెంటనే గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పూడిక తీత పనులను ప్రారంభించాలని కోరారు. పూడిక తీత కోసం రూ.25 లక్షల రూపాయల నిధులు కోసం ఎస్టిమేషన్స్ పంపించిన ఇంకా ఏ విధమైన నిధులు మంజూరు కాలేదు అని, రైతులకు పంట సాగు మొదలై రోజులు సమీపిస్తుండడంతో ఉపాధి కూలీల ద్వారా కాలువలో ఉన్న తూటుకాడను సాధ్యమైనంత త్వరగా తీయించాలని వినతి పత్రం సమర్పించారు. దీనిపై ఎంపిడిఓ భారతి మాట్లాడుతూ వర్క్ ఎస్టిమేషన్స్ సిద్ధం చేసి త్వరితగతిన పనులకు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - నిడదవోలు : కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలకు వ్యతిరేకంగా నిడదవోలు పట్టణ వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో జూన్ 4వ తేదీన జరగనున్న 'వెన్ను పోటు దినం' కార్యక్రమం సందర్భంగా నిడదవోలు నియోజకవర్గ వైసీపీ పార్టీ కార్యాలయంలో "వెన్ను పోటు దినం పోస్టర్ ను మాజీ ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ బుధవారం జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాల్ కృష్ణ , రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిశీలకులు గురుమూర్తి రెడ్డి , వైఎస్ఆర్సిపి నాయకులు జక్కంపూడి గణేష్ గారు, పట్టణ వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, పట్టణ వైసీపీ ముఖ్య నాయకులు, పెరవలి ఎంపీపీ, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా దొమ్మేటి

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం రాజోలు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో జరిగింది. అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటై రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రాపాక ప్రభు శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొమ్మేటి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షునిగా సికిలే వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షుడిగా సర్కిల్ ఫఖర్ సాహెబ్, ప్రధాన కార్యదర్శిగా పప్పుల మణికంఠ, సంయుక్త కార్యదర్శిగా గాలిదేవర స్వామి, కోశాధికారిగా ముగ్గు ప్రసాద్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నిడదవోలు పురపాలక సంఘంలో జనసేన పాగా : మంత్రి

విశాలాంధ్ర - నిడదవోలు : రాష్ట్రంలో జనసేన పార్టీ కైవసం చేసుకున్న ఏకైక మున్సిపాలిటీ నిడదవోలు అని మంత్రి దుర్గేష్ అన్నారు. వైస్ ఛైర్మన్ గా వజీరుద్దీన్ ఎంపిక కావడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆరంభం మాత్రమే నని భవిష్యత్‌లో జరిగే ఏ ఎన్నికల్లో అయినా కూటమి విజయంలో జనసేన కీలకపాత్ర పోషిస్తుందని మంత్రి దుర్గేష్ అన్నారు. జూన్ 4న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైన సందర్భంగా నిర్వహిస్తున్న పండుగలో రాష్ట్ర ప్రభుత్వానికి కానుకగా నిడదవోలు మున్సిపాలిటీని కైవసం చేసుకుని విజయం అందించామని మంత్రి దుర్గేష్ అన్నారు. జనసేన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. పురపాలక విజయంతో భారీ ఎత్తున జనసేన పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ను, మున్సిపల్ ఛైర్ పర్సన్ భూపతి ఆదినారాయణను, వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైన వజీరుద్దీన్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. జై కందుల దుర్గేష్, జై జనసేన, జై కూటమి అంటూ చేసిన నినాదాలతో ప్రాంగణం మారుమ్రోగింది.

ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - కాకినాడ : మండపేట మండలం కేశవరం గ్రామంలో 30 ఏళ్లుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వల్ల ఎన్నో ఆక్రమణలకు గురవుతూ వస్తుంది, ఆకతాయిలు కొందరు స్కూల్ ఆవరణలో, స్కూల్ బిల్డింగ్‌లో అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారు, స్కూల్ పిల్లలకు రక్షణ లేకుండా పోయింది, 40 రోజులుగా ఒంటరిగా శాంతియుతంగా దీక్ష చేస్తున్న మహిళ శ్రీవాణిపై రాళ్లతో దాడి జరగడం అమానుషం, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆక్రమణకు గురి అయిన స్థలాన్ని పాఠశాలకి అప్పచెప్పి ప్రహరీ నిర్మాణానికి నిధులు విడుదల చెయ్యాలని కోరుతూ రామచంద్రపురం డివిజన్ రెవెన్యూ అధికారి డి అఖిలకు వినతి పత్రం అందజేయడం జరిగింది, అనంతరం రాష్ట్రంలో నేటినుంచి విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా విద్యార్థులకు తాగునీటి సదుపాయం గదులలో లైట్లు ఫ్యాన్లు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరుతున్నాము. విద్యార్థులకు ట్రంకు పెట్టెలు పుస్తకాలు బట్టలు, సకాలంలో అందించాలని గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని కోరుచు న్నాము. జిల్లావ్యాప్తంగా హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ రామచంద్రపురం డివిజన్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్, రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సాయిరాం పాల్గొన్నారు.

అర్జీలు త్వరగా పరిష్కరించాలి : ఆర్డీవో

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్ డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 7 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. రాజమహేంద్రవరం, కోలమూరు గ్రామానికి చెందిన అనసూయ అనే మహిళ భర్త చనిపోయి తనకు ఎటువంటి జీవనాధారం లేనందున వితంతు పించను మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేశారు. డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా వజీరుద్దీన్ ఏకగ్రీవం

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా షేక్ వజీరుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి అడపా దుర్గేష్ తెలిపారు. పురపాలక సంఘంలో 28మంది వార్డు సభ్యులు, ఒక ఎక్స్ అఫిషియో సభ్యులు వెరసి మొత్తము 29 మంది సభ్యులు ఉండగా వైస్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా సోమవారం 15 మంది సభ్యులు హాజరు అయినారు. ఎన్నికల నిర్వహణ కోసం కోరము సరిపోయినందున ఎన్నికల నియమ నియమావళిని అనుసరించి నిడదవోలు పురపాలక సంఘం వైస్-ఛైర్ పర్సన్ పదవికి నిర్ణయించిన సమయములో ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నిక సమావేశమునకు 13మంది వైసీపీ వార్డు సభ్యులతో పాటు ఒక టిడిపి కౌన్సిలర్ తో కలిపి మొత్తం 14 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ జారీ చేయుటకు గాను ఏ పార్టీ వారును ఎన్నిక జరుగు ముందు రోజు అనగా ఆదివారం ఉదయం గం.11.00 లలోపు విప్‌ను సమర్పించక పోవడంతో ఎన్నిక నిర్వహణకు మార్గం సుగమం అయ్యింది. దీంతో వైస్-ఛైర్ పర్సన్ ఎన్నికను పురస్కరించుకొని వైస్ ఛైర్ పర్సన్ పేరును ప్రతిపాదించవలసినదిగా ప్రెసైటింగ్ అధికారి అడపా దుర్గేష్ హాజరైన కౌన్సిల్ సభ్యులను కోరారు. దీంతో 22వ వార్డు మెంబరు షేక్ వజీరుద్దీన్ పేరును వైస్ ఛైర్ పర్సన్ అభ్యర్థిగా 4వ వార్డు సభ్యురాలు గంగుల వెంకట లక్ష్మి ప్రతిపాదించగా 23 వ వార్డు సభ్యురాలు మద్దిపాటి నాగశ్రీ బలపరచారు. సమావేశంలో తదుపరి ప్రిసైడింగ్ ఆఫీసర్ హోదాలో ఇతర ప్రతిపాదనలు కోరగా ఎటువంటి ప్రతిపాదనలు రాలేదు. ఒక్క పేరు మాత్రమే ప్రతిపాదించినందున 22వ వార్డు కు చెందిన షేక్ వజీరుద్దీన్ ను నిడదవోలు పురపాలక సంఘం వైస్ ఛైర్ పర్సన్ గా ఏకగ్రీవంగ ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ అడపా దుర్గేష్ తెలియ జేశారు. ఈ ఎన్నిక పర్యవేక్షణ అధికారిగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు , నిడదవోలు పురపాలక సంఘం కమిషనర్ టి.ఎల్.పి. ఎస్.ఎస్. కృష్ణవేణి , కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఎక్స్ అఫిషియో సభ్యులు మంత్రి, స్థానిక శాసన సభ్యులు కందుల దుర్గేష్, ఇతర గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు మాజీ ఎమ్మెల్యే సత్తి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - అనపర్తి : నల్లమిల్లి గ్రామంలో గల ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం పురస్కరించుకుని నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, సర్పంచ్ నల్లా దుర్గాప్ర సాద్, వైస్ ఎంపీపీ మట్టా శ్రీను, చిన్నా,నల్లా శివశంకర్, మాగాపు దొరబాబు, మల్లెంపూడి గంగ,చవాకుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ పరిశీలనతో అక్రమాల ఆటకట్టు : ఎస్ఐ

విశాలాంధ్ర: తాళ్లపూడి : పోలీసుల కళ్ళు గప్పి, చేపట్టే ఇక ఎటువంటి అక్రమాలకు, అసాంఘిక కార్యకలా పాలకు అవకాశం లేదని, అటువంటి కార్యకలాపాలను డ్రోన్ కనిపెట్టేస్తుందని, డ్రోన్ నిఘా నుండి తప్పించు కోలేరని తాళ్లపూడి ఎస్సై టి రామ కృష్ణ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమాలను కనిపెట్టేందుకు డ్రోన్ సహకారం తో పర్యవేక్షణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు మండలంలోని బయ్యవరం, తుపాకులగూడెం గ్రామం శివారులోను, పరిసర ప్రాంతాలలోను కొండల మధ్యలో డ్రోన్ తో విజువల్స్ తీసారు. అదేవిధంగా ప్రక్కిలంక రెవెన్యూ పరిధిలోని గోదావరి పరిసర ప్రాంతాలలోను లంక భూముల్లోనూ డ్రోన్ తో ట్రైల్స్ జరిపామన్నారు. ఇకపై మండలంలో నేరాలు అదుపునకు, సారా బట్టిలు నిర్వహణ, తదితర అసాంఘిక కార్యక్రమాలును ఆదుపు చేసేందుకు ఈ డ్రోన్లను వినియోగించు తామని అవసరమైన ప్రతి సారి డ్రోన్ల సహకారంతో పరిశోధన నిర్వహిస్తామని ఎస్సై తెలిపారు.

క్షయవ్యాధి నియంత్రణపై ప్రజల్లో అవగాహన

విశాలాంధ్ర - కడియం : గతంలో కంటే క్షయవ్యాధి తీవ్రత బాగా తగ్గుముఖం పట్టిందని, ఇది నూరు శాతం తగ్గాలంటే ప్రజలకు ఈవ్యాధిపై మరింత అవగాహన కల్పించాలని కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ అన్నారు. సోమవారం కడియం, కడియపులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో టిబి ముక్తి అభియాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు ప్రైవేట్ ఆస్పత్రిలో కంటె మెరుగ్గా ఉండాలని తెలిపారు. గ్రామంలో ఉన్న టీబి వ్యాధిగ్రస్తుల వివరాలను, వారికి అందించే సేవలను గూర్చి గ్రామ సర్పంచ్ మోసిగంటి సత్యవతి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మణిజ్యోత్స్న, డాక్టర్ నాగసాయి మౌర్య, టిబి సూపర్వైజర్ శేషగిరి రావు, వైద్య సిబ్బంది విల్సన్ పాల్, మూర్తి, సత్యనారాయణ, శాంతి ప్రియ, సునీత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినోత్సవం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్లలో 4నజరిగే వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తూర్పు గోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిల్లు బోయిన వేణుగోపాలకృష్ణ పిలుపునిచ్చారు. దేవరపల్లి మండలం ఎర్నగూడెంలో వైసీపీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల వాగ్దానాలు విస్మరించి ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు అక్రమాలను తెలియజేసే టాంకి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు 4న బుధవారం ఉదయం గోపాలపురం నియోజకవర్గం లోని నల్లజర్ల గ్రామంలో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తానేటి వనిత, రాజ మహేంద్రవరం పార్లమెంటరీ అబ్జర్వర్ గురుమూర్తి, జక్కంపూడి గణేష్, వైసిపి నేతలు ఘనమని జనార్ధనరావు, కెవికె దుర్గారావు పాల్గొన్నారు.

నాలుగు లక్షల మొక్కలు నాటాలి: కలెక్టర్

విశాలాంధ్ర – తూర్పుగోదావరి : ఉపాధి హామీ పథకం కింద అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టినట్లు, అందులో భాగంగా పెంచిన మొక్కలని నాటే కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలు లక్ష్యాలను అనుసరించాలని క్షేత్ర స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో మొక్కలు నాటే కార్యక్రమంపై అధికారులకి సూచనలను చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం సంబంధించి 14 శాఖలకు చెందిన ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని, జూన్ 5 గురువారం నూరుశాతం మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు పెంచే విధంగా గత ఆరు నెలలుగా లక్ష్యాలను సాధించడం, మొక్కలు సిద్ధం చేశారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరుగుతోందని, అందులో భాగంగా తూర్పు గోదావరి జిల్లా కు నాలుగు లక్షల మొక్కలు నాటి, పెంచే లక్ష్యాలును సాధించాలన్నారు. రానున్న రెండు రోజులలో క్షేత్ర స్థాయిలో చక్కటి కార్యాచరణ సిద్ధం చూసుకొని, నివేదిక అందచేయాలని ఆదేశించారు. నీటి వనరుల లభ్యత అనుగుణంగా ఆయా ప్రాంతాలకి అనుకూలం గా ఉండే మొక్కలు నాటడం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. రోడ్డు కు ఇరువైపులా, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాలలో , నైపుణ్యాభివృద్ధి, ఏపీఐఐసి, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమం సంబంధించి సమగ్ర ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. "అకిరా మియామీ" దట్టమైన చిట్టడవి పద్ధతి ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యోగా ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం కావాలి : మంత్రి

విశాలాంధ్ర - కాకినాడ : ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్ర సాకారమే యోగాంధ్ర-2025 కార్యక్రమ అంతి లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకై యోగా ప్రతి ఒక్కరి జీవిత విధానంలో భాగం అయ్యేలా ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు డిగ్రీ కళాశాలలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య, ఆనంద, స్వర్ణాంధ్ర సాకారానికై ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్లేందుకు అధికారులు, యువత, ప్రజలంతా సమిష్టిగా కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ విశాఖపట్నం వేదికగా జూన్ 21న జరుగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగ విశిష్టతను తెలియపర్చడమే కాకుండా యోగాంధ్రప్రదేశ్ గా ప్రపంచంలో రాష్ట్రానికి మంచి గుర్తింపు తెచ్చే విధంగా ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ ఉండాలని, అందుకు తగ్గట్టుగా తగు ముందస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. యోగా కోసం 2 కోట్ల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యే విధంగా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించగా ఆ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత, ఒత్తిడిని జయించడం, శాంతి, సామరస్యం లాంటి విలువలతో సంపూర్ణ మానవులుగా ఎదగడానికి యోగ సాధన ఒక దిక్సూచిలా సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర చింతలపూడి: ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. సోమవారం చింతలపూడి తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) నిర్వహించారు.జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తో పాటు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి,నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్ పాల్గొని ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు.చింతలపూడి నియోజకవ ర్గంలో చింతలపూడి రూరల్, అర్బన్ తో పాటు పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందించే అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సోమవారం 312 అర్జీలు వచ్చాయన్నారు.కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి ఆర్.విజయరాజు,డి సి వో శ్రీనివాస్,జడ్పీ సీఈఓ భీమేశ్వరరావు,డి ఎస్ పి రవిచంద్ర,బీసీ కార్పొరేషన్ ఈడి ఎన్.పుష్పలత,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆర్వి నాగరాణి,డి సి హెచ్ ఎస్ పాల్ సతీష్ కుమార్, ఎల్ డి యం డి.నీలాద్రి,జిల్లా హౌసింగ్ అధికారి జి.సత్యనారాయణ,ఎస్ సి కార్పొరేషన్ ఈడీ యం.ముక్కంటి వివిధ శాఖల జిల్లా అధికారులు, యం పి డి వో యం.మురళీకృష్ణ, తహసీల్దార్ ప్రమద్వర,మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు,స్థానిక ప్రజా ప్రతినిదులు, పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర -భీమవరం: సోమవారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల వద్ద నుండి స్వీకరించిన అర్జీలు వాటి పరిష్కారం కొరకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి సమస్య త్వరగా పరిష్కరించేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. పదేపదే అర్జీదారులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కెసిహెచ్ అప్పారావు, ఇది శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటప్పయ్య, జయలక్ష్మి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర ఏలూరు: ఏలూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నలుగురు అధికారులు సోమవారం విధులలో చేరారు. జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్-2గా ఎన్ .వెంకటప్పయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఈయన పల్నాడు జిల్లాలో డీఈవో, డివైఈవో హోదాలలో పనిచేశారు. ఎన్టీఆర్ జిల్లాలో ఓపెన్ స్కూల్స్ డీసీగా పనిచేస్తూ ఏలూరు జిల్లాకు ఏడిగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఏలూరు డీఈవో కార్యాలయంలో ఏడి-2గా పనిచేసిన ఎం డి షరీఫ్ కాకినాడ డీఈఓ కార్యాలయానికి ఏడిగా బదిలీ అయ్యారు.ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్గా ఏ .జయలక్ష్మి బాధ్యతలు స్వీకరిం చారు. నెలరోజుల క్రితం ఏసిగా జయలక్ష్మి విజయవాడ డీజీఈ కార్యాలయంలో పదోన్నతి పొందారు. ఇదే కార్యాలయంలో 33 సంవత్సరాల మూడు నెలలు పాటు వివిధ హోదాలలో పని చేశారు. ఇప్పుడు ఏసీగా ఏలూరు జిల్లాకు బదిలీపై వచ్చి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అందరి సహకారంతో పని చేస్తామని అన్నారు.పరీక్షల విభాగంలో సీనియర్ అసిస్టెంట్ గా వి .సుధాకర్ భీమవరం డిఇఒ కార్యాలయం నుంచి ఏలూరు డి ఈ ఓ కార్యాలయానికి బదిలీపై వచ్చారు.ఇప్పటివరకు ఈ సీటు లో పనిచేసిన భాస్కర రావు రాజమండ్రి సమగ్ర శిక్షకు బదిలీ అయ్యారు ఇక రాజమండ్రి సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కే. పావని ఏలూరు డీఈఓ కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్ గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఏలూరు డీఈవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేసిన ఝాన్సీ భీమవరం కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. సోమవారం ఏలూరు డీఈఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిం చిన వీరందరినీ డి పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెదపాడు జెడ్ పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశ్వరరావు కలుసుకుని పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అ ధికారులను కలిసి అభినందనలు తెలిపిన వారిలో డి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు నేతాజీ ,జిల్లా నాయకులు పి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – కాకినాడ : జూన్ 26న మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో జూన్ 1 నుంచి 26 వరకు వివిధ కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తుపదా ర్థాలు మాదక ద్రవ్యాలు వల్ల కలిగే అనర్థాలను సూచిస్తూ రూపొందించిన పోస్టర్స్‌ను సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, విభిన్న ప్రతిభవంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వీవీవీఎస్ లక్ష్మణరావు, ఈగల్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నషాముక్త భారత్ కార్యక్రమాల ద్వారా జిల్లాలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 26న మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో జూన్ 1 నుంచి 26 వరకు చేపట్టే కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు వాడకం నియంత్రించే చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీం భాగస్వామ్యంతో జిల్లాలో ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : ఆర్డీవో

విశాలాంధ్ర - కొవ్వూరు : మీ కోసంఎం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వొచ్చిన ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నా రు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం లో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ మీకో సం పిజిఆర్ఎస్ ద్వారా సోమవారం 10 అర్జీలు వచ్చాయని తెలిపారు. అర్జీ దారులు నుంచి ఫిర్యాదు యొక్క యదార్ధ స్థితిగతులు తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన వెంకటరాజు

విశాలాంధ్ర – ఆలమూరు : జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షా ఫలితాల్లో ఆలమూరు మండలంలోని సందిపూడి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు తనయుడు వెంకటరాజు సోమవారం వెలువడిన ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచారు. ఆలిండియా స్థాయిలో ఓపెన్ క్యాటగిరి ద్వారా ఓవరాల్‌గా 1533వ ర్యాంకు, జిఈఎస్ - ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 135వ ర్యాంకు సాధించారు. 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అత్యంత ప్రతిభ కనబరిచి ఇప్పుడు జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ ఐఐటీలో సీటు సాధించి ఇంజనీరింగ్ పూర్తి చేసి తల్లిదండ్రుల కలను నెరవేర్చడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ మేరకు మండలంలోని పలువురు రాజకీయ నాయకులు, మండల అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు వెంకట రాజును అభినందించారు.

జెఈఈ. అడ్వాన్సుడ్‌లో తిరుమల ప్రభంజనం...

విశాలాంధ్ర రాజమహేంద్రవరం : కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక జె.ఇ.ఇ. అడ్వాన్స్ పరీక్షల్లో తమ తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించినట్లు తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. వివిధ కేటగిరీలలో జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు కె. ప్రణీత్ 2వ ర్యాంకు, కె. యశ్వంత్ సాత్విక్ 8వ ర్యాంకు,ఇ. వర్షిత్ 12వ ర్యాంకు,యమ్. సుమంత్ దొర 38వ ర్యాంకు, మజ్జి పురుషోత్తమ రావు 39వ ర్యాంకు,కె. అభినవ్ 42వ ర్యాంకు,జి. సుజోష్ రాజ 43వ ర్యాంకు, జి అఖిల్ సాయి 45వ ర్యాంకు,తుమాటి పూజిత అఖిల్ రాజ్ కుమార్ 85వ ర్యాంకు,ఆర్. చరణ్ తేజ 86వ ర్యాంకు, కప్పల వెంకట రామ వినీష్ 127వ ర్యాంకు,పాతపాటి వెంకట వివేక్ వర్మ 132వ ర్యాంకు,మువ్వల లిఖిత 137వ ర్యాంకు సాధించడంతో పాటుగా 165, 174,193,195, 226,231, 238,243, 245,246, 270,272, 275, 276..... ర్యాంకులు సాధించారని, 1000 లోపు 99 మంది,3వేల లోపు 272 మంది,5వేల లోపు 452 మంది,10వేల లోపు 641 మంది ర్యాంకులు సాధించారని, 400 మంది పైన విద్యార్థులు ఐ.ఐ.టి.లో సీట్లు సాధించగలరని ఆయన తెలియజేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ నున్న తిరుమలరావు అభినందించారు.